



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్రప్రదేశ్

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 23, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

## ప్రధాని మోడీ 2వ ముఖ్య కార్యదర్శిగా ఆర్బీఐ మాజీ గవర్నర్

**అక్షర విజేత, హైదరాబాద్:**



గతేడాది డిసెంబరులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా పదవీ విరమణ చేసిన శక్తికాంత దాస్ కు కీలకపదవి లభించింది. సీనియర్ ఐఏఎస్ అధికారి శక్తికాంత దాస్ ను ప్రధాని నరేంద్ర మోడీ 2వ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ టర్మ్ లో మోడీ ప్రధాని పదవిలో ఎంతకాలం కొనసాగితే, శక్తికాంత దాస్ కూడా అంత కాలం పాటు ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగుతారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన పదవీకాలంపై ఇదే నిబంధన వర్తిస్తుంది. శక్తికాంత దాస్ తాజా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఆయన నియామకం అధికారికంగా పరిగణనలోకి వస్తుంది.





## నేడు తిరుమలలో అపురూప ఘట్టం

**అక్షర విజేత,తిరుమల**

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి లక్ష్మీ కాసుల హారాన్ని నేడు ఊరేగించనున్నారు టీటీడీ అధికారులు. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ రాత్రి గరుడ వాహనసేవ అత్యంత వైభవంగా జరుగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు తనకు ప్రీతిపాత్రమైన గరుడవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం నుంచి శనివారం

-మిగతా2లో

## భూమికి ప్రతీక గుమ్మడి!

**ఎడిటర్ డా॥అనిల్ కుమార్**

భూమిలాగా గోళాకారంలో ఉండే గుమ్మడికాయ మన సంస్కృతిలో అనాదిగా భూమికి ప్రతీకగా భావించబడుతోంది. హిరణ్యాక్షుడు అనే రాక్షసుడు భూమిని విశ్వాంతరాళంలోని సముద్ర జలాలలో ముంచి వేయగా, శ్రీ మహావిష్ణువు తాను వరాహావతారం ధరించి తన కోరలతో భూమిని సముద్రాంతర్భాగం నుండి పట్టి ఎత్తి, హిరణ్యాక్షుడిని సంహరించి, భూదేవిని పరిణయమాడాడని పురాణ గాథలు చెబుతున్నాయి.

విష్ణు పత్నిగా పంచ భూతాలలో ఒకటిగా ప్రాణులకు ఆహారం, నీరు, ఖనిజాల వంటి అమూల్యమైన ఎన్నో సంపదలను ప్రసాదించే నేల తల్లిగా వెలసిన భూమిని శక్త్యానుసారం దానం చేయడం శ్రేష్ఠమైన దశ దానాలలో ఒకటిగా పురాణాలు పేర్కొన్నాయి. భూదానం చేసే వారికి అక్షయ పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని మన ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయి.

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్‌కు అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు

**అక్షర విజేత, హైదరాబాద్:**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ రోజు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్నారు. స్కానింగ్, తత్సంబంధిత పరీక్షలు నిర్వహించారు. రిపోర్ట్స్ పరిశీలించిన వైద్యులు పలు సూచనలు చేశారు. మరికొన్ని వైద్య పరీక్షలు అవసరం ఉంది. ఈ నెలాఖరునగానీ, మార్చి మొదటి వారంలోగానీ మిగిలిన వైద్య పరీక్షలు చేయించుకోనున్నారు. కాగా . 24వ తేదీ నుంచి మొదలయ్యే బడ్జెట్ సమావేశాలకు పవన్ కళ్యాణ్ హాజరు కానున్నట్లు డెప్యూటీ సిఎం కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## శ్రీస్వామి అమ్మవార్లకు కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ

**అక్షరవిజేత, శ్రీశైలం :**

శ్రీశైల మహాక్షేత్రం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఉదయం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారు పట్టువస్త్రాలను సమర్పించారు.

ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు.

-మిగతా2లో



## ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో అపశ్రుతి




- టన్నెల్ లో చిక్కుకున్న 8 మంది
- సహాయ కార్యక్రమాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- మూడు మీటర్ల మేరకు కుంగిన టన్నెల్
- ఆ మేర కుప్పకూలిన పైకప్పు
- ప్రమాదంలో13 తీవ్ర గాయాలు
- సొరంగంలో చిక్కుకున్న మరో ఎనిమంది కార్మికులు
- ప్రమాద సమయంలో లోపల 50 మంది
- 42మంది సురక్షితంగా బయటకు

వివరాలు 2లో..



## బడ్జెట్ సమావేశాలకు హాజరు కానున్న జగన్

వివరాలు 2లో..

## గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు యథాతథం

**అక్షర విజేత,అమరావతి**

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) క్లారిటీ ఇచ్చింది. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు రేపు యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేసింది. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల

-మిగతా2లో

APPSC

# బడ్జెట్ సమావేశాలకు హాజరు కానున్న జగన్

అక్షర విజేత,వెలగపూడి

మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎల్లుండి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని నిర్ణయించుకున్నారు .

అయితే గత ఎలక్షన్ లో ఓడిన తర్వాత నుండి. ఇప్పటివరకు జరిగిన అసెంబ్లీ సమావేశాలకు వైఎస్ జగన్ హాజరు కాలేదు అనేది మన అందరికి తెలిసిందే.ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే గెలవడంతో.. వైసీపీకి ప్రతిపక్ష హెూదా అనేది లేకుండా పోయింది. అయినా మాకు ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు.

కానీ అది జరగలేదు. అందువల్ల అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటూ వచ్చారు.

కానీ తాజాగా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని అధిష్ఠానం ఆదేశాలు ఇచ్చింది. ఈ నెల 24న ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం కానున్నారు.. అనంతరం వారితో కలిసి శాసన సభ కు వెళ్లనున్నారు.

# నేడు తిరుమలలో అపురూప ఘట్టం

మధ్యాహ్నం 2 గంటలకు తిరుమల శ్రీవారి లక్ష్మీహారాన్ని ఊరేగింపుగా తీసుకెళతారు. కల్యాణ వెంకటేశ్వర స్వామివారికి అలంకరిస్తారు. అలాగే- తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం నుంచి ఈ ఉదయం శ్రీ ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు ప్రారంభమవుతుంది. నగర వీధుల్లో ఊరేగింపుగా శ్రీనివాసమంగాపురానికి చేరుకుంటాయి. ఇక శ్రీవారి గరుడసేవకు ఆలయంలో టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆలయంలో ప్రత్యేక పుష్ప, విద్యుత్ దీపాలంకరణలు పూర్తి చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు, మంచినీరు, పాలు, మజ్జిగ పంపిణీ చేయనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విజిలెన్స్, పోలీస్ విభాగాల సమన్వయంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్ తో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

# గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు యథాతథం

నుంచి 5.30 గంటల వరకు పేపర్-2 జరుగుతుందని కమిషన్ తెలిపింది. అభ్యర్థులు 15 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పేర్కొంది. గ్రూప్-2 మెయిన్స్ వాయిదా అంటూ సోషల్ మీడియాలో జరుగుతోన్న తప్పుడు ప్రచారం నమ్మొద్దని కమిషన్ సూచించింది. అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరింది.. ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను అనుమతించబోమని తెలిపింది..

# భూమికి ప్రతీక గుమ్మడి!

భూదానం చేసిన దానితో సమానమైన ఫలితం భూమికి ప్రతీక అయిన గుమ్మడి కాయను దానం చేసినా లభిస్తుందన్నది పెద్దల మాట. తాను కోరిన మూడు అడుగుల నేలను త్రికరణ శుద్ధిగా దానమిచ్చిన బలి చక్రవర్తికి తక్షణమే పాతాళ లోకాధిపత్యాన్ని, తరువాత వచ్చే మన్వంతరంలో దేవేంద్ర పదవినీ ఆ శ్రీహరి ప్రసాదించినట్లు గుమ్మడికాయను దానమిచ్చిన వారికీ అష్టైశ్వర్యాలనూ అనుగ్రహించగలడు అనేది మన నమ్మకం.

మకరరాశికి శని అధిపతి. శని వాత ప్రధాన గ్రహమని జ్యోతిశ్శాస్త్రం చెబుతుంది. వాతం తగ్గడానికి నువ్వులు, నువ్వుల నూనె, గుమ్మడికాయ, మొదలైనవి వాడాలని ఆయుర్వేదం సూచిస్తుంది. అందుకే నువ్వుల నూనెతో నలుగు పెట్టుకొని, నువ్వులను, గుమ్మడికాయలను ఆనాడు దానం చేయాలని పెద్దలంటారు. ప్రతి ఇంట్లో గుమ్మడికాయను పగులగొట్టి ఆవేళ కూర వండుతారు. ఇతర కూరగాయలతో పోలిస్తే గుమ్మడికాయ పెద్ద సైజులో ఉంటుంది. ఖరీదూ ఎక్కువే. అంత పెద్ద కాయను ఒక్క కుటుంబం తినలేదు. కనుకనే గుమ్మడికాయ ముక్కలను ఇరుగు పొరుగులతో పంచుకొంటారు.

గుమ్మడికాయను శుభానికి ప్రతీకగా, దృష్టి దోషాలను తొలగించే దైవ స్వరూపంగా ప్రజలు భావిస్తారు. అందుకే ప్రతి ఇంటి ముందు గుమ్మడికాయను పసుపు వస్త్రంలో కట్టి ఉంచి వ్రేలాడదీస్తారు. అలా చేయడం వలన ఇంటికీ, ఇంటిలోని వారికీ ఎలాంటి చెడు దృష్టీ తగలదని ఒక నమ్మకం. గుమ్మడికాయతో దిష్టి తీయడం, దేవతలకు గుమ్మడి కాయతో హారతులివ్వడం, హూమ హవనాల చివరన గుమ్మడికాయను బలి ఇవ్వడం వంటి ఆచారాలు కూడా గుమ్మడికి సంబంధించి ఉన్నాయి.

గుమ్మడికాయకు పాశ్చాత్య దేశాలలో జరుపుకొనే "హాలోవీన్" పండుగకు చాలా లంకె ఉంది. ప్రతి ఏటా అక్టోబర్ 31వ తేదీనాడు దాదాపు 130 కి పైగా దేశాలు ఈ 'హాలోవీన్'ను జరుపుకొంటాయి. ఆ రోజున సాధువుల, సమీప బంధువుల ఆత్మలు ఈ లోకంలో సంచరిస్తూంటాయని నమ్ముతూ, వారిని గుర్తు చేసుకొంటూ జరుపుకొనే పండుగ ఇది. ఒక విధంగా చెప్పాలంటే భయాన్ని ఉత్సవంగా చేసుకొనే పండుగ ఇది.

హాలోవీన్‌కు నెలరోజుల ముందు నుండీ ఇళ్ళ గుమ్మాలలో గుమ్మడి కాయలను వివిధ రకాల ఆకారాలలో చెక్కి ఉంచుతారు. గుమ్మడి కాయను లాంతరులా చెక్కి అందులో క్యాండిల్స్ వెలిగిస్తారు. వీటిని "జాక్-ఓ-లాంతర్లు" అంటారు. చిన్న పిల్లలకు రకర కాల దయ్యాల వేషాలు వేసి, వారికి కానుకలను, షుగర్ క్యాండీలను పంచు తారు. గుమ్మడికాయతో స్వీట్లు, కేకులు, సలాడ్లు, తయారు చేసి పంచుతారు. ఇలా ప్రాచ్య పాశ్చాత్య దేశాలలో ఆధ్యాత్మికంగానే కాకుండా, ఆరోగ్యపరంగా కూడా గుమ్మడికి చాలా ప్రాధాన్యత ఉంది. మన సంప్రదాయ వంటకాలలో దీనికి మంచి స్థానమే ఉంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



అక్షర విజేత, దేవరపల్లి

: శాసనమండలి ఎన్నికల్లో కూటమి బలపరచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దేవరపల్లి మండలంలో శనివారం ఎమ్మెల్సె ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. దేవరపల్లి శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎర్నగూడెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఉపాధ్యాయులను కలిసి తమ ఓటును ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కోరారు ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం నాయకులు. గడ మురళి అజిత్ కుమార్, గన్ని మనీ హరికృష్ణ, ఉప్పులూరు రామారావు, గద్దె శ్రీనివాసరావు, కట్నం గణేష్, బొల్లిన విజయభాస్కర్ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో అపశ్రుతి

- 42మంది సురక్షితంగా బయటకు
- సహాయకకార్యక్రమాలకు ఎన్డీఆర్ఎఫ్ కు పిలుపు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్
- సహాయక చర్యల్లో స్పీడ్ పెంచాలని ఆదేశం
- ఘటనా స్థలంలో మంత్రులు ఉత్తమ్, జూపల్లి




హైదరాబాద్, ఆంధ్రప్రభ :

శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ పనుల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు జరుగుతున్న ఈ సొరంగం మార్గంలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. శనివారం ఉదయం 8:30 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఎస్ఎల్‌బీసీ ఎడమవైపు సొరంగం పనులు జరుగుతుండగా సుమారు 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది. నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు సొరంగం పనులు మొదలయ్యాయి. ఇంతలోనే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టన్నల్ బోర్ మెషిన్‌తో పని జరుగుతున్నప్పుడు అక్కడ ఎనిమిది మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. వారంతా అక్కడే చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి వెల్లడించారు.. మరో మంత్రి జూపల్లితో కలసి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్న ఆయన ప్రమాద వివరాలను వివరించారు..

10 రోజుల క్రితం అమర్చిన టన్నెల్ రింగ్స్ నుంచి నీరు రావడంతో ప్రమాదం సంభవించిందన్నారు.. ఇసుక కరిగి పని జరుగుతున్న రింగ్ పైన మూడు మీటర్ల మేర మట్టి పెళ్లలు విరిగిపడ్డాయన్నారు. ఆ సమయంలో అక్కడ విధులలో ఉన్న ఎనిమిది మంది అక్కడే చిక్కుకుపోయారని తెలిపారు..ప్రమాదం జరిగిన సమయంలో టన్నెల్ లో మొత్తం 50 మంది విధులలో ఉండగా, వారిలో సగం మందికి పైగా బయటకు వచ్చేయగా, మరో 17 మందిని ఫైర్ సిబ్బంది, పోలీస్ లు బయటకు తీసుకొచ్చారని చెప్పారు.. ప్రమాదం 14 కిలో మీటర్ల లోపల జరగడంతో అక్కడకు సహాయ బృందాలు వెళ్లడం కష్ట సాధ్యంగా మారిందని ఉత్తమ్ చెప్పారు..

ప్రధానంగా మట్టి పెళ్లలు రిగ్ పై పడటంతో అది కదలి అవకాశం లేకపోయిందన్నారు. దీనితో సహాయ కార్యక్రమాల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కోసం కేంద్రాన్ని అభ్యర్థించామన్నారు.. ఇదే సమయంలో స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా తక్షణం సహాయ కార్యక్రమాల కోసం సంఘటనా స్థలానికి వెళ్లవలసిందిగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఆదేశించారు.. దీంతో మూడు బృందాలు అక్కడికి బయలుదేరాయి . విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం అక్కడికి మరికొద్ది సేపట్లో అక్కడికి చేరుకోవచ్చని మంత్రి చెప్పారు. .. ఈ రాత్రికి లోపల చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు

**ప్రమాద సమయంలో టన్నెల్‌లో 50 మంది..**

టన్నెల్ ప్రమాద సమయంలో 50 మందికి పైగా కార్మికులు వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్నారు. భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల పనిచేస్తున్న కార్మికులు అప్రమత్తమై బయటకు పరిగెత్తారు. ఇప్పటి దాకా 42మంది కార్మికులను టన్నెల్ నుంచి సురక్షింతంగా బయటకు తీసుకొచ్చారు.. ఇక.. సొరంగంలో ఎనిమిది రు కార్మికులు చిక్కుకున్నారు. వారిని తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, ఈ టన్నెల్ పనులను జేపీ కాంట్రాక్టర్ సంస్థ నిర్వహిస్తోంది. సొరంగంలో చిక్కుకున్న కార్మికుల వివరాలను అధికారికంగా ప్రభుత్వం ప్రకటించింది. గుర్జిత్ సింగ్ (పంజాబ్), సన్నీత్ సింగ్ (జమ్మూ కశ్మీర్), శ్రీనివాసులు (యూపీ), మనోజ్ రూబెన్ (యూపీ), సందీప్ (జార?ండ్), సంతోష్ (జార?ండ్), జట్కా హిరాన్ (జార?ండ్). అంజూ సాహు(జార?ండ్)

**సంఘటనా స్థలానికి మంత్రుల రాక..**

ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి వచ్చారు. నాగర్ కర్నూలులో ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ప్రమాద స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు.. నాగర్ కర్నూలు కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్, ఇతర ఉన్నతాధికారులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. స్వయంగా సహాయ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు.

**సహాయ కార్యక్రమాలను హైదరాబాద్ నుంచి పర్యవేక్షిస్తున్న సిఎం రేవంత్**

%ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ పైకప్పు కూలిన ఘటనలో పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. లోపల చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తెచ్చి వారికి అత్యవసరవైద్యం అందించాని కోరారు.. అవసరమైతే గాయపడిన కార్మికులను హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించాలని సూచించారు.. కాగా, అక్కడి పరిస్థితిని రేవంత్ ఎప్పటికప్పుడు హైదరాబాద్ ఉంచి సమీక్షిస్తున్నారు..



# శ్రీస్వామి అమ్మవార్లకు కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ



తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి.అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాణిపాకదేవస్థాన

కార్యనిర్వహణాధికారి కె.పెంచలకిషోర్,

స్థానాచార్యలు ఫణికుమారశర్మ, అర్చకస్వాములు గణేశ్ గురుకుల్, వేదపండితులు అభిరామ, అన్నపూర్ణయ్య, పర్యవేక్షకులు కె. కోదండపాణి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 9 గంటల కరెంటు ఇవ్వాలి..

అక్షర విజేత ఉదయగిరి..

ఉదయగిరి నియోజవర్గంలో 8 మండలాలు ఉండగా మండలాల వారీగా రైతులకు ఇచ్చే కరెంటు లో రెండు గంటలు కోతలు విధిస్తుండడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నేడు గింజ పోసుకునే టైంలో ఇలా కరెంటు కోతలు విధించడం భావ్యం కాదని సమస్యలు ఏదైనా ఉంటే సరిచేసుకుని తిరిగి 9 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని రైతుల కోరుకుంటున్నారు గత మూడు రోజులుగా వింజమూరు మండలంలో ఏడు గంటల కరెంటు ఇస్తున్నారు.. ఇకనైనా అధికారులు స్పందించి తిరిగి 9 గంటల కరెంటు ఇచ్చి రైతులను ఆదుకోవాలి.



# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మానవతా రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ



అక్షర విజేత, దేవరపల్లి

విద్యార్థులు విద్యతోపాటు సేవా కార్యక్రమాల్లో ముందులజలోఉండాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ బలుసు.సత్యనారాయణ పిలుపునిచ్చారు. దేవరపల్లి ఆనంద్ ఎడ్యుకేషనల్‌జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌యమ్. విక్రమ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ రాష్ట్ర కన్వీనర్‌జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులనుబలుసు. సత్యనారాయణ మాట్లాడుతు విద్యార్థులు' లక్ష్యలను ఎంచుకుని. విద్యార్థులు ఇష్టపడి చదవాలని కష్టంతో కాదని,ఆధ్యాపకులు చెప్పే పాఠ్యంశాలను శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు.కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. కళాశాల వ్యవస్థాపకులు సేక్రటరీ అండ్ కర్సాపాండేంట్‌డి. సువర్ణరాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొనిగురువులు భావించే అంశాలను ప్రతి విద్యార్థి అధ్యయనం చేసివిద్యలలో మంచి ప్రతిభ కనుబరచి తల్లిదండ్రుల ఆశయాలనుసారా నెరవేర్చాలనిఇప్పటి నుండే ప్రాణాళిక బద్ధంగా చదవాలని సూచించారు.సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ యమ్. విక్రమ్ మాట్లాడుతూవిద్యార్థులకు మార్చి 2వ తేది నుండి ఇంటర్ మీడియట్ పరీక్షలుప్రారంభం అవుతున్నాయని, అన్ని సబ్జెక్ట్ పై ఆయా శిక్షణ ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు. ఆ కళాశాల ఏవో. డి. ఆనంద్ ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో విద్యర్థులకు అన్నిమౌళిక సదుపాయలు కలిపిస్తున్నట్లు తెలిపా. ఆనంతరం ముఖ్యఅతిథులు బలుసు.సత్యనారాయణ, డి. సువర్ణరాజులను కళాశాలఅధ్యాపాకులుఅభ్యపాకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## భాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత ఎమ్మిగనూరు**

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బీవీ నివాసంలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## మంత్రాలయం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి సర్పంచ్ తెల్లబండ భీమయ్య



**అక్షర విజేత మంత్రాలయం**

మంత్రాలయం పరిశుభ్రత కు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు మంత్రాలయం గ్రామ పంచాయతీ పరిధిలో ఈవో నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన చెత్త సేకరణ అవగాహన నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదోని డివిల్ పీవో నూర్జహాన్ హాజరై పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాల నీవాసు లందరూ మా ఊరులో చెత్త సేకరణ కేంద్రం ఉంది పంచాయతీ తరుపున ప్రతి రోజు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నారని వివరించారు. ఈవోపీఆర్డి ప్రభావతి, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హెూటల్ పరమేష్ స్వామి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్ శెట్టి, వెంకటేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## పాదరక్షల షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు


**అక్షర విజేత, దేవరపల్లి**

వినియోగదారుల మన్నన లు పొందాలి అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు దేవరపల్లిలో శనివారం మీ కామ్ పాదరక్ష ల షాప్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో దేశం నాయకులు గెడ మురళి అజిత్ కుమార్, సుంకర దుర్గారావు, గన్ని మని హరికృష్ణ, ఉప్పులూరు రామారావు, తదితర దేశం నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ మఠం స్వామీజీ ఆదేశాల మేరకు ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలు అందజేత

## కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు. మరియు కేంద్ర మంత్రి కుమారస్వామి లకు ఆహ్వాన పత్రికలు అందజేత



**అక్షర విజేత మంత్రాలయం**

శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో 1వ తేది నుంచి 6వ తేది వరకు శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆధ్వర్యంలో జరిగే గురు భక్తి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ కర్ణాటక సీఎం సిద్దరామయ్య,
కేంద్ర మంత్రి కుమారస్వామి లకు పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆదేశాల మేరకు శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి ఆహ్వాన పత్రికలను బెంగళూరు లోని వారి స్వగృహంలో అందజేశారు.



## మంత్రాలయం టౌన్ నందు ఆర్ఎంపీ డాక్టర్ అయ్యూబ్ నూతనంగా నిర్మించిన భవనం ప్రారంభోత్సవం

**ఎం.ఎస్. రెసిడెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**



**అక్షర విజేత మంత్రాలయం**

మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘసుధా కాలనీలో లో ఆర్ఎంపీ డాక్టర్ అయ్యూబ్ నూతనంగా నిర్మించిన ఎంఎస్ రెసిడెన్సీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీరితో పాటు వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి , యువ నాయకులు దశరథ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచ్ హెూటల్ పరమేష్ స్వామి , ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు.



## ఇరానీ డూడ్ కేఫ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత ఎమ్మిగనూరు**

ఎమ్మిగనూరు పట్టణం నందు సమీపంలో టిడిపి కార్యాలయం పక్కన ఉన్నటువంటి నూతన ఇరానీ డూడ్ కేఫ్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ హెచ్పి167 హైవేలో చిలకలదోన గ్రామంలో లారీ ఆటో డి



**అక్షర విజేత మంత్రాలయం**



కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామం నందు ఎన్ హెచ్ పి 167 హైవే రోడ్ లో కర్ణాటక లారీ. కే .ఏ. 34సి 6929. నెంబర్ గల లారీ ఎమ్మిగనూరు వైపు నుంచి మంత్రాలయం కు వెళ్తుండగా చిలకలదోన గ్రామానికి చెందిన ఎరుకల కృష్ణమూర్తి ఆటో రోడ్డుపై పోతున్నటువంటి ఆటోను లారీ ఢీకొట్టడంతో అదే రోడ్డుపైన ఉన్నటువంటి నందవరం గ్రామానికి చెందిన పింజరి నర్సాజి వ్యక్తికి బలంగా గాయాలు అవడంతో అక్కడున్నటువంటి గ్రామస్తులు కలిసి మెరుగైన చికిత్స కోసంఅంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చడం జరిగింది.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్ధి రాజశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం నియోజవర్గ శాసన సభ్యురాలు దివ్య ఆదేశంతో ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ తుని నియోజకవర్గం తుని మండలం తిమ్మాపురం గ్రామాలలో ఓటర్ల ల ను అభ్యర్ధి స్తున్న తుని నియోజకవర్గం సినియర్ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, సుంకర పావని,కుటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు





**గోపాలపురం అక్షర విజేత**

క్రీడ లు యువతకు విద్యా సోపానాలు అని...మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన "42వ రాష్ట్రస్థాయి టెన్ని కోయిట్" పోటీల ముగింపు వేడుకలు ప్రధానోపాధ్యాయులు శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష ఏపీసి సుభాషిని, ఏఎమ్ఓ గౌరీ శంకరరావు, ఉప విద్యాశాఖ అధికారి రామన్న దొర సందర్శించారు. ఈ క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ 21, 22 రెండు రోజుల పాటు, టెన్నికాయిట్ క్రీడలలో గెలుపొందిన, క్రీడాకారులు 13 జిల్లాల క్రీడాకారులు.. 48వ జాతీయ పోటీలు ఒరిస్సా రాష్ట్రంలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో 25 నుండి 29. 3.25 నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో, స్త్రీపురుషుల జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనేందుకు గెలుపొందిన క్రీడాకారులను సర్టిఫికెట్స్, మేమెంటో, శాల్ తో సత్కరించారు. బాలికల విభాగం నుండి 1. డి. మౌనిక- విజయనగరం,2.పి. రేణుక- విజయనగరం,3. జి. శ్రావణి- విజయనగరం,4.ఎన్. ఈశ్వరి- కర్నూలు, 5.కే.జ్యోతిక- అనంతపూర్, 6. ఏ.మౌనిక- పశ్చిమగోదావరి. బాలురు విభాగం నుండి 1.పిజె ఎండి రామ్ రామారావు-కాకినాడ 2.వినయ్ కుమార్- కాకినాడ 3.సిహెచ్ తారకేశ్వరరావు- శ్రీకాకుళం, 4. త్రిమూర్తులు- కాకినాడ, 5. పవన్ కుమార్ పశ్చిమగోదావరి 6. బి. చంటిబాబు- పశ్చిమగోదావరి గెలుపొందిన క్రీడాకారులు ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏ. మహేశ్వరరావు, గ్రామ పెద్దలు .ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దె. చంద్రశేఖర్, పేరం రవీంద్ర, సెక్రటరీ కె ఎన్ వి. సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, ఎ. వెంకటేశ్వరరావు, రామకృష్ణారాజు, ఎం. లక్ష్మణరావు, మునీశ్వరరావు, రమేష్, సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు

# టమోటా పండించిన రైతులకు ఉచితంగా రైతుబజార్ల అమ్ముకునే విధముగా ఏర్పాటు చేయుట

## ఉద్యాన శాఖ అధికారిని విజయ లక్ష్మి



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం రైతుల కు అండగా ఉద్యాన శాఖ మరియు ప్రభుత్వం ఉద్యాన శాఖ డైరెక్టర్ మరియూ మార్కెటింగ్ శాఖ కమిషనర్ తేలి కాన్ఫిరెన్స్ ద్వార టమోటా పండిస్తు సరైన మార్కెట్ రేటు లేని రైతులకు ఉద్యాన శాఖ మరియు మార్కెటింగ్ శాఖ వారు లు కలసి టమోటా పండించిన రైతులకు ఉచితం గా ఎటువంటి నియమాలు లేకుండా రైతు బజార్‌లో అమ్ముకునే విధ%శీ% గా ఏర్పట్లు చేయడం జరిగింది ఒక వేళ రైతులు అమ్ము కోలేని పరిస్థితి లో వారు కాకపోతే వారి తరుపున యెవరో ఒక వ్యక్తి ను నియమించు కొని అమ్ముకోవచ్చు . దీనికీ గానూ రైతులు మీ ఆర్ ఎస్ కే(రైతు సేవ కేంద్రం) సిబ్బందిని కలసిన లేదా ఉద్యాన అధికారి కి సమాచారం ఇచ్చినా అలాగే రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ ను కలిసిన వివరాలు పూర్తి గా చెప్పగలరు.తుని,తోండంగి, కోట నందూరు మండలాల్లో రబీ కూరగాయలు సాగు సూమారుగా 78 ఎకరాల్లో సాగు అవుతుంది . వాటిలో టమోటా, క్యాబేజీ , కాలి ఫ్లవర్ వంటి తదితర పంటలు సాగులో ఉన్నవి.రబీ సీజన్లో నీటి ఎద్దడికి తట్టు కోగలిగేలాంటి టమోటా పంటను వి.కొత్తూరు , వల్లూరు గ్రామాలలో సాగు చేయుచున్నారు. రబీ సాగు చేసే రైతులు బావి నీళ్లు వాడి సాగు చేస్తూంటారు.రబీ సాగు సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో మొదలైనది . ఉద్యాన శాఖ అధికారుని విజయలక్ష్మి వాటిని పరిశీలించి 75 శాతం కూరగాయలు కటింగ్ చేయడం జరిగినది. 25 శాతం చివరి కోతల్లో ఉన్నవి అని అన్నారు.కావున రైతు సోదరులు ఈ అవకాశన్ని ఉపయోగించు కో గలరు అని

హార్టికల్చర్ అధికారిని విజయ లక్ష్మి అన్నారు. ఫోన్ నెంబర్ తుని 7995086851 కు చేసి వివరాలు తెలుసుకోవాలని అన్నారు.

# కేప మల్లవరం గ్రామంలో ఘనముగా అడవిరాజుల బాబు పండుగలు







**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, కే ఏ మల్లవరం గ్రామంలో అడవి రాజులు బాబు పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రాజబాబును ముందు వరుస లో నిలుపుకొని ఆయన పాదాలకు పూజలు చేసుకుని, గ్రామంలో ఉన్న ప్రతి వీధిలోని, ప్రతి ఇంటి నుండి వేలాది మంది ఆయన వెంట బయలుదేరి రాగా గ్రామ శివారులలో ఉన్న వనములో అడవి రాజుల బాబుకి ప్రత్యేక పూజలు జరుపుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మా గ్రామంలో గత 150 సంవత్సరాలకు పైగా ఈ పండుగను జరుపుకోవడం ఆచారంగా వస్తున్నదని మా తాత ముత్తాతల నుండి మా గ్రామంలో ఈ పండగ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్నామని, గత 30 సంవత్సరాలు నుండి నా ఆధ్వర్యంలో ఈ పండుగ కొనసాగుతుందని తెలియజేశారు. మాకు సంక్రాంతి, దసరా కంటే ఈ పండుగ మాకు ప్రధానమని ఈ పండుగను దేశ విదేశాల్లో ఉన్న బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అల్లుళ్లు, కూతుర్లు వస్తారని తెలియజేశారు. సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు, కళ్ల మిరుమిట్లు గొలిపే బాణాసంచా కాల్పులు, తీర్థం జరుగుతుందని తెలియజేశారు. ఈ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ టి రామకృష్ణ భారీ బందోబస్తు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# చినదొడ్డిగల్లులో తడి,పొడి చెత్త సేకరణపై అవగాహన ర్యాలీ

**తడి పొడి చెత్త వేర్వేరు చేసి క్లాప్ మిత్రలకు అందజేయాలి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్**



**అక్షర విజేత నక్కపల్లి :**

పరిశుభ్రత పారిశుద్ధ్యం (స్వచ్ఛ భారత్) కార్యక్రమంలో భాగంగామండలంలోని చినదొడ్డిగల్లులో గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో తడి,పొడి చెత్త వేర్వేరు చేసి క్లాప్ మిత్రులకు అందజేయడంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయ సిబ్బంది సహా ఆశా కార్యకర్తలుతడి పొడి చెత్త వేర్వేరు చేసి క్లాప్ మిత్రలకు అందజేసే వియాయమై గ్రామస్తులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూతడి పొడి చెత్తనువేరు వేరు చేసి ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ క్లాప్ మిత్ర లకు అందజే యాలని సూచించారు.దీనిపై శనివారం, ఆదివారాలలో రెండు రోజులు పాటు సచివాలయ సిబ్బంది క్లాప్ మిత్రులతో కలిసిప్రతి ఇంటికి తిరిగి తడి పొడి చెత్తను సేకరించి గ్రామంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తరలిస్తున్నారని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం చందర్రావు,మహిళా పోలిస్ శాంతి కుమారి, ఏఎన్ఎం రమణమ్మ,సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంగళగిరిలో జరిగిన ప్రజా సంఘాల విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు..

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కే.ఎస్ లక్ష్మణరావు గెలిపించండి..



**అక్షర విజేత మంగళగిరి...!**

కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజవర్గం నుండి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఓట్లేసి గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు అన్నారు. శనివారం సాయంత్రం మంగళగిరి ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజా సంఘాల విస్తృత సమావేశం జరిగింది. పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య అధ్యక్షత వహించారు. రామారావు తన ప్రసంగానికి కొనసాగిస్తూ లక్ష్మణరావు గత మూడుసార్లు ఎమ్మెల్సీగా గెలిచి శాసనమండలిలో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికు లు, స్కీమ్ వర్కర్ల సమస్యలపై నిరంతరం శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. అవే కాకుండా రైతులు, చేతి వృత్తిదారులు, చేనేత కార్మికుల, కౌలు రైతుల సమస్యలను అనేక పర్యాయములు ప్రస్తావించడం జరిగిందని అన్నారు. పాలక వర్గాలు ఎవరైనా ప్రజల తరఫున మాట్లాడేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమేనని అన్నారు. మంగళగిరి ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం డి డి ఆర్ సి సమావేశాల్లో గాని, శాసనమండలిలో గాని ప్రస్తావించడం జరిగిందని అన్నారు. జిల్లాలో లక్ష్మణ్ రావు గెలుపు కోసం దళాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. ఆదరణ అనూహ్యంగా ఉందని అన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా లక్ష్మణరావు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు వివి జవహర్లాల్, ఈ మని అప్పారావు, జేవి రాఘవులు, పి బాలకృష్ణ, వై కమలాకర్, ఎం బాలాజీ, పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయాలి

**అక్షర విజేత, దేవరపల్లి**



దేవరపల్లి హైస్కూల్లో ఎంఈఓ తిరుమల దాస్ ఆధ్వర్యంలో, హెచ్ఎం శ్రీలక్ష్మి అధ్యక్షతన జరుగుతున్న అంగన్వాడి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో నాలుగో రోజున శిక్షణ కార్యక్రమానికి ఏ ఎం ఓ గౌరీ శంకర్ , ఏపీసి ఎస్ సుభాషిని హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ ను ఫౌండేషనల్ స్కూల్స్ గాను, అంగన్వాడీ టీచర్లను ఈసీసీఈ టీచర్లు గాను సంబోధించాలని సూచించడం జరిగింది మరియు సెంటర్లను ఏ విధంగా బలోపేతం చేయాలి అనే అంశాలపై తగు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగలక్ష్మి అంగన్వాడి సెంటర్లో జరుగుతున్న కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో సృజనాత్మకతకు సంబంధించిన అంశాలను చాలా అద్భుతంగా ప్రదర్శించారు మరియు ఈసీసీ డే ని ఆహ్లాదకరమైన వాతావరణంలో నాటకీకరణ రూపంలో చేయడం జరిగింది. జిల్లా రిసోర్స్ పర్సన్ మహాలక్ష్మి విజయశాంతి శ్రీదేవి నీరజ విజయలక్ష్మి శశికళ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వర్సిటీ రమణీయతలో పర్యావరణ విభాగం సేవలు అవసరం

ఆచార్య జి. సింహాచలం, ఏ.ఎన్.యు. తాత్కాలిక రిజిస్ట్రార్




అక్షర విజేత మంగళగిరి....!

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రకృతి రమణీయతను పెంపొందించడంలో పర్యావరణ విభాగం సేవలు సూచనలు సలహాలు అవసరం అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం పేర్కొన్నారు. పర్యావరణ విభాగం లో రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా పిచ్చుకల వంటి పర్యావరణానికి మేలు చేసే చిన్నచిన్న పక్షులను ఆకర్షించే విధంగా, వర్సిటీని రూపొందించడంలో పర్యావరణ విభాగ ఆచార్యులు తగిన పరిశోధనాత్మక సలహాలను అందించాలని కోరారు. రెండు రోజులుగా దేశం నలుమూలల నుండి ఎంతోమంది పర్యావరణహితులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకై ఎంతో విలువైన చర్చలు జరపడం అభినందనీయమని కొనియాడారు. సదస్సు ను విజయవంతం చేసిన ఆచార్యులైన ఎ.వి.వి.యస్ స్వామి,పి బ్రహ్మజీ లతో పాటు అతిథి అధ్యాపకులు డాక్టర్ వి సుభాషిని, డాక్టర్ సి.హెచ్ సునీత, డాక్టర్ కె.శశిధర్ లను అభినందించారు.పర్యావరణ శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఏ వి వి ఎస్ స్వామి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలిపే ఉద్దేశంతోనే ఇలాంటి సదస్సులను విభాగం ఏర్పాటు చేస్తున్నదని, ఇందుకు సహకరిస్తున్న వర్సిటీ పరిపాలనా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. సదస్సు సంచాలకులు ఆచార్య పి బ్రహ్మజీ మాట్లాడుతూ అవని ఆరోగ్యమే అందరి ఆరోగ్యమని, మనం పర్యావరణాన్ని కాపాడుకోవాలని, భవిష్యత్ తరాల వారికి ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని మనం అందించాలని అన్నారు. అనంతరం పరిశోధక పత్రాలను సమర్పించిన విద్యార్థినీ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారు. ఈ సదస్సులో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం.

యర్రమల్ల చిన్నారెడ్డి సుశీలమ్మ దంపతులు.



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో

మర్రిపాడు మండల పరిధిలోని నందవరం గ్రామంలోని శ్రీ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం నందు యర్రమల్ల చిన్నారెడ్డి ధర్మపత్ని సుశీలమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగునని ఈ కార్యక్రమానికి మండలం నలుమూలల నుండి భక్తులు విచ్చేసి శ్రీ విశాలాక్ష్మి సమేత విశ్వేశ్వర స్వామి వార్ల విశేష పూజలు కార్యక్రమాలు మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ,తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమేశ్వరుడి కృపాకటాక్షములను పొందగలరని వారు కోరారు.

## పాత మంగళగిరిలో ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు..

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించండి...
మేకల మోహనురావు గారునీ కోరారు ప్రజా సంఘం నాయకులు...!



అక్షర విజేత మంగళగిరి....

కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టబద్దుల నియోజకవర్గం నుండి పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పాత మంగళగిరిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం జరిగింది. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కొరకు శాసనమండలిలో ప్రశ్నించే లక్ష్మణరావు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వై కమలాకర్, ఎం చలపతిరావు, పి బాలకృష్ణ, ఎస్ కోటేశ్వరావు, గోలి దుర్గాప్రసాద్, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం దొంగతనం కేసులో 8మంది ముద్దాయిల అరెస్టు

**4.80 కేజీల బంగారం, రూ.2,00,000/- నగదు స్వాధీనం**
**సుమారు 5కేజీల బంగారం చోరీ కేసును 6 రోజులలోనే ఛేదించి, ముద్దాయిలను అరెస్టు చేసిన గుంటూరు జిల్లా పోలీసులు.**





అక్షర విజేత గుంటూరు.....!

గుంటూరు జిల్లా .సతీష్ కుమార్ గారి దిశానిర్దేశంలో 6 ప్రత్యేక పోలీస్ బృందాలుగా దర్యాప్తు చేపట్టి ముద్దాయిలను పట్టుకొని, వారి వద్ద నుండి సుమారు 5 కోట్ల విలువ గల బంగారపు వస్తువుల స్వాదీనం చేసుకున్న పోలీసులు.కేసు చేధనలో ప్రముఖ పాత్ర పోషించిన జిల్లా అదనపు ఎస్పీ(క్రైమ్స్) శ్రీమతి %ఎ%. సుప్రజ గారు మరియు %జజూ% బృందం.ఈ కేసు చేధన స్వీయ సంతృప్తి ఇచ్చిందని తెలిపిన ఎస్పీ గారు.కేసు చేదనలో పాల్గొన్న ప్రతిఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బందికి “గుడ్ సర్వీస్ ఎంట్రీ(%+ూజు%)” ప్రకటించిన ఎస్పీ గారు.రెక్కి, పక్కా ప్రణాళిక, పథక రచనతో రెండు ద్విచక్ర వాహనాలతో వెంబడించి, సినీ ఫక్కీలో బంగారము చోరీ చేసిన నిందితులు.అయిన పకడ్బందీ దర్యాప్తుతో అరెస్టు చేసిన పోలీసులు.నిందితులను గుర్తించుటలో సీసీటీవీ కెమెరాలు పాత్ర ఎంతో కీలకం. కావున ప్రజలు సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించిన ఎస్పీ గారు.దర్యాప్తుకు సహకరించిన విజయవాడ సిటీ పోలీస్ వారికి ప్రత్యేక ధన్యవాదములు.

ఈరోజు(22.02.2025) జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన శ్రీ ఎస్పీ గారు.

**కేసు వివరాలు :-**

క్రైమ్ నెంబర్ : 81/2025
316(5), 61(2), 303(2), =/ష 3(5)

**జైహింద్ కాంప్లెక్స్, డివిఆర్ జెవెల్స్,విజయవాడ.**

ది.15.2.2025 వ తేదీన %ణుం=% జ్యుయలర్స్ షాపు యజమాని అయిన దివి.రాము విజయవాడలో గల తన షాప్ నందు తయారు చేయించిన సుమారు 5 %ఖస్త్ర% ల బంగారు ఆభరణములను ది.17.2.2025న నల్గొండ, సూర్యపేట, నకరికల్లు మొదలైన ఏరియాలకు పంపించుటకు గాను ఒక బ్యాగ్ నందు భద్రపరచి, తన వద్ద నమ్మకంగా పనిచేస్తున్న మరియు బంధువు అయిన దివి.నాగరాజుకు అప్పగించి, మంగళగిరిలో తన ఇంటికి తీసుకుని వెళ్లవలసినదిగా ది.15.2.2025 వ తేదీన రాత్రి 8:50 గంటలకు అప్పగించటమైనది. తరువాత సుమారు 9.23 గంటలకు సదరు దివి. నాగరాజు తన యజమాని దివి.రాముకు ఫోన్ చేసి, తన వద్ద ఉన్న బంగారం బ్యాగ్ ను స్కూటి ముందు పెట్టుకుని వస్తుండగా, మార్గ




మధ్యలో ఆత్మకూరు అండర్ పాస్ వద్ద గల స్పీడ్ బ్రేకర్ వద్దకు వచ్చేసరికి, గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఒక బైక్ మీద వచ్చి, తన వద్ద ఉన్న బంగారం గల బాగ్ ను లాక్కుని ఫ్లై ఓవర్ వైపునకు పారిపోయినారు అని తెలియ పరచగా, వెంటనే దివి.రాము నేరస్థలం వద్దకు వచ్చి, విచారించుకుని, నిజంగానే ఎవరో దొంగలు బంగారం బ్యాగ్ ను దొంగిలించుకుని పోయినట్లుగా తగిన చర్య తీసుకుని న్యాయం చేయవలసినదిగా మంగళగిరి రూరల్ పోలీస్ వారికి ఫిర్యాదు ఇవ్వటం జరిగినది.సదరు ఫిర్యాదు అందిన వెంటనే మంగళగిరి రూరల్ పోలీస్ వారు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు తెలియపరచి కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించినారు. ఈ కేసును గుంటూరు జిల్లా %ఙూ% శ్రీ. %ూ%. సతీష్ కుమార్ గారు ఒక సవాలుగా తీసుకుని జిల్లా నేర విభాగ అదనపు ఎస్పీ శ్రీమతి. %ఖ%.సుప్రజ గారు, %ూఎంశ్రీ.ూ (ాడూ%) శ్రీ. %ూం%.రవి కుమార్ గారు, ట్రైనీ ఐపిఎస్ అధికారిని దీక్ష %ూ% గారు, మంగళగిరి నార్త్ %ణూ% శ్రీ. %జష్ట%.మురలి కృష్ణ గారు,%జజూ% డీఎస్పీ శివాజీ రాజు గారు, మంగళగిరి రూరల్ %జ×%, శ్రీ శ్రీనివాసరావు గారు, పెదకాకాని %జ×%.శ్రీ.నారాయణ స్వామి గారు, మంగళగిరి రూరల్ %ూ×% శ్రీ.చిరుమామిళ్ల వెంకట్ గార్లతో కూడిన 6 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, అడుగడుగునా కేసు పురోగతిని పరిశీలిస్తూ పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ, కేవలం 6 రోజుల్లోనే కేసును ఛేదించి, దొంగిలించిన బంగారాన్ని రికవరీ చేయడం జరిగినది.

పథక రచన:-

ముద్దాయిలు ఒక ప్రణాళిక, పథకం ప్రకారం, నిందితుడు దివి.నాగరాజు అదే షాపులో పనిచేస్తున్న భరత్, గతంలో బంగారం పని చేసిన నవీన్, ఇర్ఫాన్, మోహన్ మరియు వారి స్నేహితులైన లోకేష్, చందు, అరుణ్ ఏ బిక్షు అను వార్లతో పథకం రచించి ఎక్కువ మొత్తంలో బంగారమును విజయవాడలోని షాపు నుండి మంగలగిరిలోని యజమాని ఇంటికి తీసుకువెళ్ళే సమయములో సదరు బంగారు బ్యాగ్ ను విజయవాడ నుండి మంగళగిరికి తీసుకు వస్తున్న సమయములో బంగారం బ్యాగ్ ను మాయం చేసి గుర్తు తెలియని దొంగలు లాక్కుని పోయినట్లుగా సృష్టించి, యజమానికి అదేవిధంగా చెప్పి మోసగించాలని, అదే పథకం ప్రమాదం నిందితుడు దివి.నాగరాజు మంగళగిరి వస్తుండగా నవీన్ మరియు ఇర్ఫాన్ లు %ూ 39 ాచీ% 1625 పల్సర్ 220 బైక్ పై హెల్మెట్, రేస్ ప్యాడ్ లు కాళ్ళకు కట్టుకుని మరియొక్క స్నేహితుడైన మోహన్ అనునతను %ూ39=చీ% 3295 యమహా %=%15 బైక్ పై కొంచెం దూరం నుండి నాగరాజు స్కూటిని వెంబడిస్తూ చుట్టుప్రక్కల గమనిస్తూ ఆత్మకూరు అండర్ పాస్ వద్ద మంగళగిరి లోకి వస్తూ ఉండగా దివి.నాగరాజు వద్ద ఉన్న బ్యాగ్ ని నవీన్ మరియు ఇర్ఫాన్ లు స్వయంగా తీసుకుని ముందుకు వెళ్ళిపోయినారు. నాగరాజు నాటకీయంగా కొంతదూరం ముందుకు వెళ్ళి బ్యాగ్ ని దొంగలు లాక్కుని పోయినారని యజమాని దివి. రాముకి తెలియపర్చినాడు. అది నిజమని నమ్మి దివి.రాము పోలీస్ వారికి ఫిర్యాదు ఇచ్చినాడు.ఎస్పీ గారి ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన 6 ప్రత్యేక పోలీస్ బృందాల వారు ముమ్మర దర్యాప్తు జరిపి %జజ% కెమెరాల ఫూటేజీ, టెక్నికల్ అనాలసిస్, పాత నేరస్తుల కదలికలు మొదలైన వాటి ద్వారా సమాచారం సేకరించి ఇంటి దొంగలే ఈ పని చేశారని గుర్తించి ముద్దాయిలను అదుపులోకి తీసుకుని చోరీ సొత్తు మొత్తాన్ని రికవరీ చేయటం జరిగింది. చోరీ చేసిన ఆభరణాలు కొన్నింటిని నవీన్, లోకేశ్ మరియు చందులు నవీన్ కి చెందిన %చీవీ% కల్చర్ షాపులో,కొన్ని ఆభరణాలను లోకేష్ వాళ్ళ ఇంటిలోని టైర్ నందు దయగా, మరికొన్ని బంగారు ఆభరణాలను కరిగించగా దాని తాలూకు బంగారు ముద్దలను స్వాదీన పర్చుకోవటమైనది.నిందితులలో ఒకరైన ఇర్ఫాన్ పరారీలో వున్నాడు, అతని వద్ద కొంత బంగారము రికవరీ చేయవలసి వున్నది.ఈ కేసు చేదనలో అదనపు ఎస్పీ క్రైమ్స్ శ్రీమతి సుప్రజ గారి బృందం, సాంకేతిక విభాగ బృందం, సిసి కెమెరాల టీమ్, %ఊత్వస్త్రతీఖ్ఊశీఅ% బృందాలు విశేష కృషి చేసినారు. ఈ కేసు చేధనలో పాల్గొన్న ప్రతిఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బందిని అభినందించి వారికి “గుడ్ సర్వీస్ ఎంట్రీ” రివార్డులు ప్రకటించడం జరిగింది.ఈ కేసు చేధనలో గుంటూరు జిల్లా పోలీసులకు విజయవాడ ఏసిపి శ్రీ శరత్ బాబు గారు, కృష్ణ లంక సీఐ నాగరాజు గారు మరియు వారి సాంకేతిక సిబ్బంది సహకారం అందించినారు.వారికి కృతజ్ఞతలు అని ఎస్పీ గారు తెలిపినారు.

స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు :-

1. సుమారు 4.800 %ఎస్త్ర%లు బంగారపు ఆభరణాలు
2. ఒక యెమహా %=%15 రేసు బైక్
3. ఒక పుల్సర్ 220 %ఎష% రేసు బైక్
4. చోరీ చేసిన బంగారాన్ని దాచిన టైరు.5. రూ.2,00,000/- నగదు.

# చేతి వృత్తిదారులకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు విఫలం




అక్షర విజేత మంగళగిరి....!

చేతి వృత్తుల పరిరక్షణకు, వృత్తి దారుల సంక్షేమానికి కార్పొరేషన్లకు నిధులు కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఉదయం 10 గంటలకు మంగళగిరిలోని వేములపల్లి శ్రీకృష్ణ భవనం సిపిఐ కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ తెలిపారు. శనివారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోను, రాష్ట్రంలోను చేతివృత్తులను ప్రోత్సహించుటలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. ఆయా వృత్తులలో ఆధునీక యంత్రాలు రావడం కార్పొరేటర్లుకు పాలక ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు రాయితీల రూపంలో అందిస్తుంటే వృత్తిదారులు కార్పొరేటర్ల పోటీ పడలేక పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 24న జరిగే సదస్సులో చేతివృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు.

ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. నాగాంజనేయులు మాట్లాడుతూ సముద్ర సంపదను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు కట్టబెడుతూ మత్స్యకారులు జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతివృత్తులను రక్షించుకునేందుకు వృత్తి దారులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. గీత పనివార్ల సంఘం నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ గీత వృత్తిపై ఆదారపడి జీవనం సాగిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం రూపొందించిన జివోలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. చేతివృత్తిదారుల హక్కుల సాధన కోసం పాలక ప్రభుత్వాలపై పోరుబాట సాగించేందుకు నిర్వహించతలపెట్టిన ఈ సదస్సులో చేతివృత్తిదారులు పాల్గొని విజయవంతం చేయాలని కాశయ్య కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మంగళగిరి నియోజకవర్గం కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అనవరపు ప్రభాకర్, ఏఐపియుసి నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

## మామిడి తోటలో తెగులు నివారణ పై రైతులకు అవగాహన

ఉద్యాన వన శాఖ అధికారిని విజయలక్ష్మి.



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం బిళ్ళ నందూరు రెవెన్యూ గ్రామంలో మామిడి తోటలో తెగులు నివారణకు రైతు రెడ్డికి హెచ్ ఓ అధికారిని విజయలక్ష్మి అవగాహన కల్పించారు.

1.తేనె మంచు పురుగు: ఈ పురుగు లేత కొమ్మలు చిగుళ్ళు పుతనుంచి రసాన్ని పీల్చి ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి, పుతమాడుతుంది, పిందే రాలుతుంది. ఈ పురుగు విసర్జించిన తేనె వంటి పదార్థాలపై నల్లని మసి మంగు ఏర్పడుతుంది.

వీటి నివారణకు తోటలో నీళ్లు నిలువకుండా ఉంటే వాటి ఉధృతి తక్కువగా ఉంటుంది . క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీలీటర్లు లేదా ఇమిడాక్లొప్రిడ్ 0.3 మిల్లీలిటర్లు ఒక లీటర్ నీటిలో కలిపి పిసికారి చేయాలి.

2. తామర పురుగు: ఈ పురుగు కొత్త చిగురు మీద, పిందెల మీద ఆసంఖ్యకముగా చేరి, గోకి రసాన్ని పీల్చువేస్తాయి. దీనివలన ఆకులు చిన్నవిగా ఉండి ఆ తర్వాత రాలిపోతాయి. ఇవి పుష్ప గుఛ్ఛాలపై, పిందిలపై చర్మ గోకి రసం పీల్చడం వల్ల వక్క రంగులో చర్మము బీటలు వారి మంగు రాతి మంగు ఏర్పడి కాయ నాణ్యత పడిపోతుంది. వాటి నివారణకు ఫిప్రోనిల్ 2 మిల్లి లీటర్లు లేదా 0.3 మిల్లీమీటర్లు ఇమిడాక్లొప్రిడ్ ఒక లిటర్ నీటికి కలిపి పిసికారి చేయాలి. తేనె మంచు తామర పురుగులు ఉన్నప్పుడు 0.25 గ్రాముల ధయెమితోక్సామ్ లిటర్ నీటికి కలిపి పిసికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

3. పిండి నల్లి: మామిడి పిందె కాయలపై, కోడలపై తెల్లని పిండి వంటి పదార్థమును కవచంగా కలిగి ఉన్న చిన్న పురుగులు ఆశించి తీవ్రమైననష్టము కలుగు చేస్తాయి. ఈ దూది లాంటి కవచల క్రింద ఉండే పురుగులు గుంపులు గుంపులుగా చేరి పిందె ల రసాన్ని పిలుస్తాయి. దీనివల్ల వాటి పెరుగుదల తగ్గి పోవరము లేదా కాయ రాలిపోవడం జరుగుతుంది. చెట్టుకి మీటర్ ఎత్తులో పాలిథిన్ సీట్స్ కట్టడం గ్రీజు పుయడం ద్వారా పురుగులు చెట్టు పైకి పాకకుండా నివారించవచ్చు.1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 0.04 శాతం డైమిథోయేట్ లెటర్ నీటికి కలిపి చెట్ల భాగాలకు బాగా తడచేలా పిచి కారి చేయాలి.

పక్షి కన్ను తెగులు: ఈ తెగులు సోకినప్పుడు ఆకులపై గోధుమ రంగు మచ్చలు, లేత రెమ్మలపై పూతకాడలపై నల్ల ని మచ్చలు కాయలపై నల్లని నొక్కుకు పోయిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన పూత మాడిపోతుంది. పిందె లపై నల్లని మచ్చలు ఏర్పడి చిన్న పిందెలు రాలిపోతాయి. ఎండు కొమ్మలను తీసివేయాలి. ఈ తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాముల లేదా డైథేన్ ఎమ్ -45 - మూడు గ్రాములు లేదా ఒక గ్రామ్ కార్బండజిమ్ ఒక లీటర్ నీటికి కలిపి పూత సమయంలో 15 రోజులు వ్యవదిలో రెండు సార్లు పిసికా చేయాలి అని ఉద్యాన శాఖ అధికారిని విజయలక్ష్మి రైతులకు వివరించారు.

## కోటనందూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ఎన్.ఎం.ఎం.ఎస్ కు ముగ్గురు విద్యార్థులు ఎంపిక



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం భారతదేశంలో పేద కుటుంబాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ విద్యను కొనసాగించడానికి సహాయపడే స్కాలర్షిప్ కొరకు జరిగే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) జరిగిన ప్రతిభా పరీక్షలలో కాకినాడ జిల్లా, కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎన్ వేణుగోపాల్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు కీర్తి వర్షిని, అరిటాకుల ఉదయభాను, వంజరి కార్తీక్ లను కే నాగభూషణం, పి రామకృష్ణ, కే వీరభద్రరావు ఈ ముగ్గురు ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చి పంపారని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు 9, 10, తరగతులకు, ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం నకు, సంవత్సరానికి 12,500 చొప్పున ఉపకార వేతనం నాలుగు సంవత్సరాల పాటు వస్తుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఎంపికైన ముగ్గురు విద్యార్థులను ఎస్ఎంసి కమిటీ చైర్మన్ చందక శ్రీను, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయుల బృందం, తోటి విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

# పిపి కుంట వద్ద నివాసమున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

సిపిఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం
పేదలకు ఇంటి పట్టాలుఇవ్వమంటే-కట్టుకున్న గూడులను కూల్చి వేస్తాం అని బెదిరించడం సరికాదు
రెవిన్యూ అధికారుల నుండి నిర్దిష్ట హామీ వచ్చేంతవరకు దీక్షలు కొనసాగిస్తాం..
సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్





అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో

గోపవరం మండలం పి.పి కుంట వద్ద ప్రభుత్వ భూమిలో 365 రోజులు గ గుడిసెలు రేకుల షెడ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న వారికి అక్కడేఇంటి పట్టాలుమంజూరు చేయాలని మౌలికసౌకర్యాలు అయిన మంచినీళ్ళ,రోడ్లు, కరెంటు ఏర్పాటుచేయాలని, కబ్జాయిన ప్రభుత్వ భూములు స్వాదీనం చేసుకోకుండా మా గుడిసెల జోలికి వస్తే తిరుగుబాటు చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు శనివారం పి. పి కుంట వద్ద జాతీయ రహదారి ప్రక్కన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన అయన మాట్లాడుతూ..... ఇల్లు లేని గ్రామీణ ప్రాంత నిరుపేదలు 2024 ఫిబ్రవరి 4వ తేదీ న ప్రభుత్వ బంజరు భూమి అయిన 1561 నందు గుడిసెలు వేసుకొనిఉండగా వారి సమస్యలు పరిష్కరించాల్సిన రెవెన్యూఅధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పైపెచ్చు ఈ మధ్యకాలంలో మీరు ఇక్కడఇండ్ల నిర్మాణం చేపట్ట వద్దని ప్రతిరోజు అధికారుల వేధింపులు ఎక్కువ అయినాయి, మండలంలో గోపవరం బేతయపల్లి, మడకలవారిపల్లిలో వందల ఎకరాల భూములు అన్యాక్రంతం అయినాయి రెవిన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న భూములనుండి పి. పి కుంట వరకు ఆక్రమించుకున్న ఒక్క ఎకరం అయిన స్వాధీనంచేసుకున్నారా! చేసుకోక ఇంకా ఖాళీ భూములు ఏమున్నాయని వెతికి సిండికేటురాజకీయ నాయకులకు (వైసీపీ - టిడిపి)కట్టబెట్టాలని చూస్తున్నారని అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అక్రమార్కులపై కేసులు పెట్టి ప్రభుత్వ భూములోహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనిఆయనడిమాండ్ చేశారు. 365రోజులుగా ఉన్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా కూలగొడతామని బెదిరించటం సరైంది కాదని ఈ దీక్షలు ప్రధాన ఉద్దేశం అధికారుల నుండి నిర్దిష్టమైన హామీ ఇచ్చేవరకు కొనసాగిస్తామనిఆయనతెలిపారు ఈ కార్యక్రమంలో భూపోరాట కమిటి కన్వీనర్ పి.వి.రమణ, మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యులు విజయమ్మ శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురవయ్య, సుబ్బారాయుడు, లక్షుమ్మ కె.పెంచలయ్య లక్ష్మయ్య సుప్రజ రమాదేవి ప్రభాకర్ దీక్షలో కూర్చున్న వారు ..శివ, ఓబులమ్మా బిబి సుధాకర్, షఫీ మరో 20మంది కూర్చున్నారు.

# మట్టి దందా పైగా అటవీలో దందా

- చింతలపూడి కాలువ గట్టును పొట్టన పెట్టుకున్న వైసిపీ ధనుష్.
- కాగా తాను మనిషితో అటవీలో జామాయిల్, వెదురురు అక్రమ రవాణా.
- వైసిపీ హయం లో చింతలపూడి గట్టు త్రవ్వి కోట్ల రూపాయల అక్రమార్జన.
- చింతమనేని పై దాడిలో నిందుతుడి కొడుకు సాయి అక్రమ అటవీ దందా.
- కూటమి ప్రభుత్వం లో కూడా ఆగని ఇద్దరి ఆగడాలు.



అక్షర విజేత టి. నర్సాపురం.

అధికారం ఉంది కదా అని ప్రజా ఉపయోగంగా ఉన్న కాలువ గట్టును పొట్టన పెట్టుకున్నాడు. ఆ పై ఆగకా ఎవ్వరు ప్రశ్నించిన అధికారం నాది అంటూ రంకులేస్తూ టి. నర్సాపురం మండలం కి చెందిన ధనుష్ మట్టి దందా ను తేర లేపి కోట్ల రూపాయలు ను కొల్లగొట్టాడు. వైసిపీ పెద్దలు తాను వెనక ఉన్నారంటు విర్రవేగి మత్తులో మాటలు తూలి మట్టి దందా సాగించాడు. పుష్కళంగా అందరికి నీటిని అందించే విధంగా అప్పటి టిడిపి ప్రస్తుత కూటమి ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా భారీ నగదును బాధితులకు అందించి కాలువ లు త్రవ్వి ఆ మట్టి ని గట్టు గా పోసి నీరు నిల్వ ఉంచే విధంగా చేస్తే ఆ గట్టు పై టి. నర్సాపురం మండలం కి చెందిన ధనుష్ కన్ను పడింది. పగలు రాత్రి తేడా లేకుండా జగనన్న కాలనీలు అని అలాగే గ్రామాలలో గృహ నిర్మాణాలు ఇతర అవసరాలకు మట్టి అక్రమంగా త్రోలి అక్రమర్జన అర్జించినట్లు పలు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అలాగే ఇతనికి సమబందించిన వ్యక్తిని అటవీ శాఖలో పోస్టింగ్ ఇప్పించి అటవీలో ఉన్న వెదురు, జామయిల్ అక్రమంగా అమ్మే విధానాన్ని సాయి రూపంలో రూపొందించాడు. దీనితో అటవీ శాఖలో ఉన్న కలప దర్జాగా అమ్ముతున్నారు లక్షల రూపాయలను దోచుకున్నారు. ప్రస్తుతతం వీరు చేసిన దందా బయట పడటం తో పరుగులు పెడుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి వీరు చేసిన అక్రమాలపై అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటారా లేక మమ అనిపిస్తరా వేచి చూడాలి మరి.

### వైసిపీ హయం లో ఇసుకాసురుడు ఈనె

ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం మక్కినవారిగూడెం, అప్పలరాజుగూడెం, బండివారిగుండెం సహా మిగిలిన పంచాయతీల్లో ఇసుక మాఫియా వైసిపీ పెద్ద ఆధ్వర్యంలో ధనుష్ భారీగా సాగించారు. అప్పటి అధికారులను కళ్ళు గప్పి వేల ట్రక్కుల ఇసుకను అక్రమంగా తరలించినట్లు తెలుస్తోంది. దర్భాగూడెం రిజర్వ్ ఫారెస్ట్ బండివారిగూడెం రెవెన్యూ కి ఉన్న మధ్య కాలువలో తాను ఎమ్మెల్యే మనిషి ని అంటూ సంబంధిత అధికారులను సైతం బురిడీ కొట్టించి ఇతగాడు చేసిన వ్యవహారం అంతా ఇంతా కాదు. ఒక్క ఇసుక, మట్టే కాదు పేదలను వారి అవసరాలను ఆసరా గా తీసుకొని లక్షల రూపాయలు కొట్టేసాడని తెలుస్తోంది.

### మత్తు లో కూడా మనోడితో చిత్తే

ఇతగాడు చేసే అక్రమాలు ఎవరైనా ప్రశ్నిస్తే పక్కన ఉన్న రౌడీ ముఖకి మత్తు పదార్థాలు సేవించి ఉజు కలిపి వారిపై రౌడీఇజం చూపించిన దాకలాలు కూడా ఉన్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ఈ వైసిపీ ధనుష్ చేసిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ధనుష్ తో సాయి అటవీ అక్రమాలు

ధనుష్ మట్టి ఇసుక అక్రమ రావణాలో దిట్టా అయితే సాయి మాత్రం అటవీ సంపదను అక్రమంగా తరలించడం లో సూత్రదారుడిగా తెలుస్తోంది. ఆ ఫారెస్ట్ బీటు కి తానే పై అధికారుని అంటూ చేసిన హడావుడి పలు గ్రామాల్లో రైతులు ఆగ్రహిస్తున్నారు. అటవీలో పోగాకు బ్యారన్లకు ఏర్పాటు చేసే బాజులు కు జామాయిల్ కడ్డీలు అలాగే వెదురు కలప ఆకారంగా మార్గం లో తరలించినట్లు ఆ బీటు కి చెందిన రైతులు చెప్పడం విశేషంగా ఉంది. ఇక్కడ నిరుద్యోగులుగా వేల మంది ఉంటే ఎక్కడో 70కిలోమీటర్ల లో ఉన్న వ్యక్తిని ఫారెస్ట్ ఎఫ్. డి. సి వాచార్ గా నియమించడం అలాగే అతని అవినీతి తాండవం చేయడం అర్థం పడుతోంది.



# ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గంలో ఎస్సీల అభివృద్ధి శూన్యం

## సంఘమిత్ర చైర్మన్ సొద్దల పెంచలయ్య ఆవేదన..!





అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో :

బద్వేల్ ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం గా ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు అవుతున్నా దళితుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పేదరికం,దారిద్ర్యం, అంటరానితనం తిష్టి వేసుకొని తాండవిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బద్వేల్ మండలం, సి. కొత్తపల్లి సి.ఆర్. నగర్ లో 2.వ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను సంఘమిత్ర సంస్థ చైర్మన్ సొద్దల పెంచలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లో ప్రభుత్వ భూములు విశాలంగా ఉన్నందున కబ్జాదారులు యదేచగా కబ్జాచేస్తూ వందల ఎకరాల భూములు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. బద్వేల్ నియోజకవర్గం లో బద్వేల్ పట్టణం అభివృద్ధి అయిందంటే దానికి కారణం కమ్యూనిస్టు పార్టీ లేనని ఇల్లు లేని నిరుపేదలకు ఎవరు చేయలేని పని కమ్యూనిస్టులు అనేక కాలనీలు నిర్మాణం చేసి బద్వేల్ పట్టణం విస్తరించడానికి కారకులైనారని కొనియాడారు. వారి పోరాటాలన్నీ పేదల కోసమే అని అందులో భాగంగానే ఈ సీ. కొత్తపల్లి గ్రామ పొలంలో వారు భూ పోరాటం చేశారని కానీ ఇది ఓర్చుకోలేని కొంతమంది వీటిని కూల్చాలని కుట్ర చేస్తున్నారని అదే జరిగితే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. పోరాటంలో పేదలు. దళితులు. గిరిజనులు. ఎక్కువ సంఖ్యలో ఉన్నారు కాబట్టే అధికారులు స్పందించడం లేదని ఇది అంటరానితనం కాదా అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఇక్కడ పునరావాసం ఏర్పాటు చేసుకోని ఉన్న పేద ప్రజలకు ఇట్టి పట్టాలు. కరెంటు. నీళ్లు. మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో సంఘమిత్ర ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలు.ప్రజా సంఘాలు.దళిత సంఘాలు తో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్షలో కె. బాలస్వామి,ఎస్. కొండయ్య,జె .విజయ్, జి. రామ లక్ష్మమ్మ,జి. కమలమ్మ, బి.రాజేష్, ఎస్ .మరియమ్మ,జి.రాజక్క,జి .కుమారి,జి. ఆదిలక్ష్మి,కె.పీరమ్మ, ఎస్. వెంకట లక్ష్మమ్మ,ఎన్. అంకయ్య,సి. పుల్లమ్మ, బి.నారాయణ,కె. వెంకటసుబ్బయ్య,ఎ. పెద్ద సుబ్బరాయుడు,కె. విజయమ్మ, బి. సింహాద్రి,యం. కొండయ్య కూర్చున్నారు అదేవిదంగా ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి. బాలు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్యము సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.